



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం, 20 జూలై 2025


### సంక్షేమ పథకాల అమలు పట్ల...

# శ్రద్ధ వహించాలి

● దిశ వేదికగా అధికారులకు విశ్వేశ్వర్ రెడ్డి సూచన ● సమన్వయంతో పని చేయాలని ఆదేశం




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (జూలై 18) :** దిశ అంటే ఒక మార్గం, అభివృద్ధి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ ఛైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు.

విశ్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయితీ రాజ్, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, జాతీయ రహదారులు, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ, ఇరిగేషన్, ఆర్అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

### వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థుల సమస్యల పట్ల

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు...

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై, 19):** వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్షం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వసతి గృహాల్లో అధికారుల సందర్శన, గురుకుల పాఠశాలల్లో సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, వన మహోత్సవం, నర్సరీల నిర్వహణ, సన్న బియ్యం అందుబాటు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి వసతి గృహాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. గురుకుల పాఠశాలల నిర్వహణ, మేనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలకు గురైన సంబంధిత అధికారులలే బాధ్యత వహించాల్సి ఉంటుందని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మిగతా 3లో

# గంజాయి ముఠా అరెస్ట్

■ డీసీపీ కోటి రెడ్డి ■ ఒడిశా నుంచి తరలింపు
■ 42 కేజీల గంజాయి స్వాధీనం



42 కేజీల గంజాయిని పట్టుకున్న ఎస్వోటీ పోలీసులు

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (జూలై 19):** ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నామని మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి శనివారం తెలిపారు. శుక్రవారం శామీర్‌పేటలో ఎస్ఓటీ మెడ్చల్ జోన్, శామీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి 42 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, ఇతర వస్తువుల విలువ సుమారు రూ.15 లక్షలుగా ఉందన్నారు. అరెస్ట్ చేసిన వారు బీదర్‌కు చెందిన బెల్లాలే ప్రవీణ్, వికాస్ జాదవ్ అలియాస్ అవినాష్, సతీష్ కాదంగా గుర్తించారు. వీరంతా గతంలోనూ మాదకద్రవ్య కేసుల్లో అరెస్టైనట్లు తెలిపారు. పరారీలో ఉన్న వారిలో ఒడిశా మాల్కాన్గిరికి చెందిన జీతూ అలియాస్ హ్యాపీ, సంగారెడ్డి నాగల్‌గిద్దకు చెందిన హీరామన్ రాథోడ్ ఉన్నారు. నిందితులు ఒడిశా నుంచి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ కు తీసుకొచ్చి, అక్కడి నుంచి సంగారెడ్డిలోని వ్యక్తికి అప్పగించాల్సి ఉండేదని కోటి రెడ్డి వెల్లడించారు. సమాచారం ఆధారంగా శామీర్‌పేట రొటరీ–II వద్ద వారిని పట్టుకున్నట్టు చెప్పారు. ఈ కేసులో మిగతా 3లో

# వానకాలం... జరా పైలం

● సీజనల్ వ్యాధులతో అప్రమత్తం ● పారిశుధ్య లోపంతో జ్వరాలు ● పొంచి ఉన్న డెంగ్యూ మలేరియా ముప్పు ● జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన



మండల కేంద్రంలోని పిఏసిఎస్ బ్యాంక్ పక్కన నిలిచిన నీరు

**వానకాలం ప్రారంభం అవడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే కాలం ఆసన్నమైంది. ఈ కాలంలో కలుషితనీరు ఆహారం తీసుకోవడంతో పాటు పరిసరాల పరిశుభ్రత లేకపోవడంతో జ్వరం జలుబు మలేరియా డెంగీ టైఫాయిడ్ తదితర రోగాల బారిన పడుతుంటాం. ఈ కాలంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది**

**మంచాల, మేజర్ న్యూస్ (జులై 19) :** వర్షాల వల్ల గ్రామాలలో నీరు నిలిచిపోతుంది. దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలిసి వస్తుంది. మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇప్పటికే అధికారులు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

★ జాగ్రత్తలు తీసుకోవాలి..

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండడం ద్వారా చాలా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. మిగతా 2లో

### ఇన్చార్జిలా పాలన

# ఎంతకాలం?

● ప్రభుత్వాలు మారినా తీరని అధికారుల సమస్యలు
● సమయానికిరాని అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు




**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 19) :** ప్రభుత్వాలు – పాలకులు మారిన కార్యాలయాలల్లో అధికారుల సమస్యలు తీరడం లేదు. ఓ అధికారికి రెండు నుండి మూడు బాద్యతలు ఉండటంతో వారు ఎటు న్యాయం చేయడం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. ఇన్‌చార్జీల బాద్యతలు ఉన్న అధికారులు ఎప్పుడు వస్తారు... మిగతా 3లో



# సంక్షేమ పథకాల అమలు పట్ల... శ్రద్ధ వహించాలి

మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు,వాటి ప్రయోజనాలు, ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామాలు, మండల, పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మష్రుమ్ (పుట్టగొడుగుల) పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, అదే విధంగా గాలివానకు జిల్లాలో ధ్వంసమైన జిల్లాలో పాలీహౌస్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులకు తెలిపారు.

అంగన్వాడీలు, పాఠశాలల్లో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గుడ్డుతో పాటు సోయామిల్క్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని చెరువుల్లో ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు వచ్చి సొసైటీలను లీజుకు తీసుకుని చేపలు పట్టడంతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు. జిల్లాలోని మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించి కావాల్సిన వలలను కూడా అందజేయాలని, తద్వారా స్థానిక మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ సంబంధిత శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఇదివరకే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని డబుల్ ఇండ్లకు సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని ఎంపీ బ్యాంకర్లను ఆదేశించారు. ముద్ర, విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివృద్ధికి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదారులను పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. అనంతరం చేవెళ్ల, రాజేంద్రనగర్ ప్రాంత రైతుల కోసం మిల్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని దిశ కమిటీ సభ్యులు ఎంపీకి విన్నవించారు.

జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, ఆయన స్పందిస్తూ గోపాలమిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు, సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. దిశ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తెచ్చారు.దిశ సమావేశంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వానకాలం... జరా పైలం

మొదటిపేజీ తరువాయి...

వర్షాలకు నీరు చేరడం, పరిసరాలలో నీటి నిల్వలు పెరగడం వల్ల వివిధ రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తాగునీటి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షం నీరు నిలిచిన ప్రాంతాలు దోమలకు ఆవాసాలుగా మారతాయి. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని వైద్యులు చెప్తున్నారు.

★ తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

★ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. భోజనానికి ముందు, మల మూత్ర విసర్జన తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి

★ కాచి చలార్చిన నీటిని, తాజా ఆహారపదార్థాలను మాత్రమే తీసుకోవాలి

★ బయట ఆహార పదార్థాల జోలికి వెళ్లొద్దు. పండ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగి వాడాలి

★ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ప్రతివారం ఒక రోజు డ్రై డే పాటించాలి

★ చిన్నారులు, వృద్దులు తమ శరీరం పూర్తిగా కప్పుకునేలా దుస్తులు ధరించాలి

★ ఇళ్ల చుట్టూ ఖాళీ ప్రదేశాలలో వర్షపు నీరు నిలిచే చోట ఆయిల్ బాల్స్ వేయాలి

★ అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను కలవాలి

★ పరిశుభ్రత చాలా కీలకం



వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మన శరీర ఉష్ణోగ్రత 100 డిగ్రీలు దాటితే జ్వరంగా ఉన్నట్లు గుర్తించాలి. అనారోగ్యంగా ఉన్నట్లు కనిపిస్తే ఆస్పత్రికి వెళ్లాలి. వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇస్తాం. ప్రతి ఫ్రైడేను డ్రై డేగా చేసుకోవాలి. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.

– బి. శ్రావణ్ కుమార్ రెడ్డి,
పిహెచ్‌సీ వైద్యులు మంచాల

# శంకర్పల్లి రైల్వే స్టేషన్ కు వచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్...



● శంకర్పల్లి రైల్వే స్టేషన్లో పలు ఎక్స్ప్రెస్ రైలు నిలపాలి:ఎమ్మెల్యే కాలె యాదయ్య ● శంకర్పల్లి రైల్వే స్టేషన్లో ప్రత్యేక ట్రైన్ లో కాజీపేటకు వెళ్లిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి



**శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 19):** శంకర్పల్లి రైల్వే స్టేషన్ కు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వచ్చారు. శనివారం రోజున ఆయన సంగారెడ్డి జిల్లాలోని ఐఐటి లో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అక్కడనుండి ఆయన కాజీపేటలో ఒక రైలు ప్రారంభోత్సవానికి వెళ్లడానికి, రోడ్డు మార్గంలో శంకర్పల్లి రైల్వే స్టేషన్ కు వచ్చి, ప్రత్యేక రైలులో కాజీపేట రైల్వే స్టేషన్‌కు వెళ్లారు.అంతకుముందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే లు యాదయ్య, మహేశ్వర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, హరీష్ బాబు, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యలు శంకర్పల్లి రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. అక్కడ నాయకులతో కాసేపు ముచ్చటించారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రైల్వే అధికారులు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే యాదయ్య శంకర్పల్లిలో హుబ్లీ నుంచి హైదరాబాద్ వెళ్లే రైలు, ముంబై నుంచి విశాఖపట్నం వెళ్లే రైలు, బీదర్ నుంచి మచిలీపట్నం వెళ్లే రైలు, హైదరాబాద్ నుంచి హుబ్లీ వెళ్ళే రైలు, విశాఖపట్నం నుంచి ముంబై వెళ్లే రైలు, మచిలీపట్నం నుంచి బీదర్ వెళ్లే రైళ్లను శంకర్పల్లిలో ఆపిల చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతిపత్రం అందించారు.

అంతేకాకుండా బిజెపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రాములు గౌడ్, వాసుదేవ్ కన్నా, భయానంద్, రామ్మోహన్, దయాకర్ రెడ్డిలు శంకర్పల్లిలో ఎంఎంటీఎస్ రైళ్లను వికారాబాద్ వరకు పొడిగించి, శంకర్పల్లి రైల్వే స్టేషన్ ను ఆధునికరించాలని కేంద్రమంత్రి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ , డిఆర్ఎం బి కె జైన్, పిసీసీఎం రమేష్, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ బెనర్జీ, రైల్వే సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు. శంకర్పల్లి పోలీసులు, రైల్వే పోలీసులు రైల్వే మంత్రి రాకతో భారీ బందోబస్తు నిర్వహించారు.

# పసునూరి బిక్షపతి చారి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

● పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 19):** మీర్ పెట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసి పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27 డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి జన్మదిన పురస్కరించుకొని సిర్ల హిల్స్ కాలనీ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 150 విద్యార్తులకు నోట్ బుక్స్ మరియు చాక్లెట్స్ పంపిణీ చేయడం జరుగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ఆయన చేతుల మీదగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీ రాములు మాట్లాడుతూ.... బిక్షపతి చారి పుట్టిన రోజు సందర్భంగా గవర్నమెంట్ స్కూల్ లో నోట్ బుక్స్ పంచడం మంచి ఉద్దేశమని, వారికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని రాబోయే రోజుల్లో రాజకీయంగా మరిన్ని పదవులు రావాలి ప్రసాదించాలని కోరుకుంటూ బిక్షపతిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, గాజుల మధు,మాజీ ప్రజా ప్రతినిధులు , జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, నీల రవి నాయక్ ఇంద్రావత్ రవి నాయక్, చెవ్వా శ్రావణ్, చిల్లంపల్లి రాజశేఖర్, ద్యాసని తిరుపతి రెడ్డి, విక్కీ సాగర్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సాధు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా మహిళా నాయకులు, కె. లతాశ్రీ, మాజీ వార్డ్ నెంబర్ కాసోజు అర్పితా చారి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్ హర్షిత రెడ్డి, ప్రదీప్,స్థానిక కాలిని అధ్యక్షుడు రుద్ర వెంకటేష్, శివ కుమార్ చారి, అనిల్ అశోక్ బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# నందిగామలో కార్డన్ సెర్చ్

● పాల్గొన్న డిసిపి, ఏసిపి, 270 మంది పోలీసులు ● 280 గ్రాముల గంజాయి, గ్యాస్ సిలిండర్, 40 బైక్‌ల పట్టివేత









**నందిగామ,మేజర్‌న్యూస్(జూలై 19):**

నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పటెంపుల్ పృథ్వీ వెంచర్ లో శనివారం శంషాబాద్ డిసిపి రాజేశ్వర్, షాద్ నగర్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ ల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో 280గ్రాముల గంజాయి, ఒక గ్యాస్ సిలిండర్ తో పాటు సరైన పత్రాలు లేని 40 బైకులను పట్టివేసినట్లు డిసిపి రాజేశ్వర్, ఏసిపి శ్రీకాంత్ గౌడ్ లు తెలిపారు. ఈసందర్భంగా సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు కార్డన్ సెర్చ్ కొనసాగింది. డిసిపి, ఏసిపి, నందిగామ సిఐల ఆధ్వర్యంలో 270 మంది పోలీసులు బృందాలుగా ఏర్పడి ఇళ్లను సోదా చేశారు. ఈ తనిఖీలో ఎలాంటి పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో పోలీసులు రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.

ఈ సందర్భంగా శంషాబాద్ డీసీపీ రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు వారి భద్రత కోసమే తాము కార్డెన్ సెర్చ్ పేరిట ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.కార్డెన్ సెర్చ్ తో ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నేరాల నియంత్రణ కొరకు పోలీసుశాఖ అన్ని గ్రామాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసినట్లు తెలిపారు. నేరాలను అరికట్టడం, శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని ఆయన వివరించారు.

గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100కి ఫోన్ చేయాలని డిసిపి సూచించారు. కార్డెన్ సెర్చ్ లో సారి అయిన పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు, 4 రిఫిల్లింగ్ గ్యాస్ సెంటర్లు, నాలుగు బెల్ట్ షాపులు, 8 బ్యాగుల గుట్కాలు, 285 గ్రాముల గంజాయిను సీజ్ చేదినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, ఏసిపి శ్రీకాంత్ గౌడ్, 6 మంది సిఐలు , 10మంది ఎస్ఐలు , 20మంది ఏఎస్ ఐ లు, 35మంది హెడ్ కానిస్టేబుళ్లు 170 మంది పోలీస్ సిబ్బంది మొత్తం సుమారు 270 మంది పోలీసులు ఈ కార్డన్ సెర్చ్ లో పాల్గొన్నారు..

# అన్ని వర్గాల ప్రజల్లో బీజేపీ పార్టీ పట్ల నమ్మకం,విశ్వాసం గట్టిగా ఉంది

**● ప్రజల్లో నమ్మకం కోల్పోయిన కాంగ్రెస్,ఉనికి కోసం ఆరాటపడుతున్న బిఆర్ఎస్ పార్టీ. ● లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపుదాం. ● చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి.**

**తాండూరు మేజర్ న్యూస్ (జూలై 19):** అన్ని వర్గాల ప్రజల్లో బీజేపీ పార్టీ పట్ల నమ్మకం విశ్వాసం గట్టిగా ఉన్నదని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని, బిఆర్ఎస్ పార్టీ తమ ఉనికి కోసం ఆరాట పడుతుందని,ఆ రెండు పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మడం లేదని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో శనివారం నాడు బిజెపి పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్డమైన హామీలు ఇచ్చి ఏవొక్కటి సరిగ్గా అమలు చేయలేదని అందుకు ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ భూమి లేని పేద వారికి భూమి ఇస్తానని అనడం,నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం,ఇంకా ఎన్ని హామీలు ఇచ్చారని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోయారని ఆయన తెలిపారు. బీజేపీ పార్టీ మాత్రం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని,మేము హామీలు తక్కువ ఇవ్వడం,పనులు ఎక్కువగా చేస్తుంటామని ఈ విషయం ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ గాలి బాగా ఉన్నదని లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపుదామని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా కు,వికారాబాద్ జిల్లా కి చాలా తేడా ఉన్నదని,రాజకియాల్లో ఇంకా పొంజుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎంపీ కొండా పేర్కొన్నారు. బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయ్యి ఏడాది గడుస్తున్నా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించక పోవడం విచారకరమని ఆమె పేర్కొన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో ఓడిపోతాం అని భయంతోనే కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన జిల్లాలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని ఆమె మండిపడ్డారు. జిల్లాలో రోడ్ల పరిస్థితి అత్యంత అధ్వానంగా ఉన్నదని ఆమె అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ


సమావేశంలో మాట్లాడు తున్న ఎంపీ కొండా.

అత్యధిక స్థానాల్లో గెలిపించడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. కార్యకర్తలకు బీజేపీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నేతలు:శ్రీకాంత్,కొప్పుల రాజశేఖర్ రెడ్డి,ఎన్నికల జిల్లా కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా,ఉప్పరి రమేష్,నాగారం మల్లేశం,బాలి శివకుమార్,సాహు శ్రీలత,జుంటిపల్లి వెంకట్,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ శ్రేణులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని,బంగారు శృతి ని ఘనంగా సన్మానించారు.


కొండాను సన్మానిస్తున్న దృశ్యం.

# గంజాయి ముఠా అరెస్ట్

మొదటిపేజీ తరువాయి... ఎన్డిపిఎస్ చట్టం కింద శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆపరేషన్‌ను డీసీపీ ఎన్. కోటి రెడ్డి పర్యవేక్షించగా, ఎస్ఓటీ డీసీపీ డి. శ్రీనివాస్, అదనపు డీసీపీ ఏ. విశ్వప్రసాద్, ఏసీపీ బాలగంగిరెడ్డి, శామీర్‌పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. పౌరులు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే డయల్ 100, 7901105423, వాట్సాప్ 9490617444కు సమాచారమివ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థుల సమస్యల పట్ల
# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు...

మొదటిపేజీ తరువాయి...



అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని బట్టి చెల్లించాల్సిన డబ్బును లబ్ధిదారులకు అందచేయాలని కలెక్టర్ తెలిపారు. వనమహోత్సంలో భాగంగా శాఖల వాటిగా ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పెద్ద మొత్తంలో ఈత మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నర్సరీ నిర్వాహణలను సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, మండల ప్రత్యేక అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

# ఇన్చార్జిలా పాలన ఎంతకాలం?

మొదటిపేజీ తరువాయి...


బాలుర వసతి గృహం

ఎప్పుడు పోతారో తెలియడం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో గతంలో పనిచేసిన పర్మినెంట్ ఎంపీడీఓ హరీష్‌కుమార్ పంచాయతి రాజ్ కమీషనర్‌కు వెళ్లడంతో సుమారు రెండేళ్ల నుండి ఇప్పటి వరకు పర్మినెంట్ ఎంపీడీఓ పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఎంపీఓగా పనిచేస్తున్న రతన్‌సింగ్‌కు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాద్యలతో పాటు డీయల్‌పీఓ బాద్యతలను కూడ అప్పగించింది.

దీంతో వారు ఎటు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా సూఫర్‌డెంట్, జూనియర్ అసిస్టేంట్ పోస్టుతో పాటు అటెండర్ పోస్టు కూడ ఖాళీగా ఉంది. పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాప్ నర్స్‌గా పనిచేసిన స్వరాజ్యం సుమారు ఎనమిది నెలల క్రితం హైద్రాబాద్ సరోజిన కంటి ఆసుపత్రికి బదిలీపై వెళ్లడంతో అప్పటి నుండి స్టాఫ్‌నర్స్ పోస్టు ఖాళీగా ఉంది. దానితో పాటు సూఫర్ వైజర్ పర్మినెంట్ లేరు. సీహెచ్‌ఓ పోస్టు ఖాళీగ ఉంది. విద్యుత్ సబ్ స్టేషన్‌లో సబ్ ఇంజనీర్, ఇద్దరు లైన్ మెన్‌ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ కూడ ఇన్‌చార్జీల పాలనతో కొనసాగుతున్నట్లు సమాచారం. రెవెన్యూ కార్యాలయంలో పర్మినెంట్ సర్వేయర్ లేరు.

ఇక్కడ కూడ ఇన్‌చార్జీ సర్వేయర్ కొనసాగుతుంది. వారు ఎప్పుడు వస్తారో ... ఎప్పుడు పోతారో ఎవరికి తెలియదు. దీంతో సర్వేయర్ అందుబాటుల్లో లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు ఆర్‌ఐ పోస్టులకు పర్మినెంట్ ఉన్నా, ఓ ఆర్‌ఐ ఇతర మండలంలో పనిచేస్తున్నారు. పెద్దేముల్ బాలుర వసతి గృహంలో పర్మినెంట్‌గా ఉన్న సంఘమేశ్వర్ పరిగికి బదిలి వెళ్లడంతో అప్పటి నుండి యాలాల మండల ఇన్‌చార్జీ వార్డన్ బాల్‌రాజ్‌తో కొనసాగుతుంది. ముఖ్యంగా మండలంలో సుమారు మూడేళ్ల నుండి పర్మినెంట్ ఎంఈఓ లేరు అప్పటి నుండి ఇన్‌చార్జిలతో కొనసాగుతుంది. దీంతో ప్రభుత్వ కార్యాలయాలల్లో పూర్తి స్థాయి అధికారులు లేక సమస్యలు కుంటుపడుతు న్నాయని, పర్మినెంట్ అధికారులు ఎప్పుడు వస్తారో, అప్పుడే మండలంలో సమస్యలు లేకుండా ఉంటాయని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. అంతేగాకుండా పర్మినెంట్ సర్వేయర్ లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌చార్జీ ఉన్నా సర్వేయర్ ఎప్పుడు వస్తారో ... ఎపుడు పోతారో తెలియడం లేదని, ఈ విషయాన్ని మండల అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పర్మినెంట్ అధికారులను ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కీసరకు చౌరస్తకు వెలుగులు నింపిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్

**● కమిట్మెంట్ ఉన్న అధికారి ఏ కమీషనర్ వెంకట్ రెడ్డి**
**● కమిషనర్ స్పందనకు సంతోషం వ్యక్తం చేస్తున్న కీసర ప్రజలు, వాహనదారులు**


కీసర ప్రధాన చౌరస్తాలో వెలుగుతున్న హై మాస్ట్ లైట్స్

**కీసర,మేజర్ న్యూస్:** కమిట్మెంట్ ఉన్న అధికారి నూకల వెంకట్ రెడ్డి అని మరోసారి నిరూపించుకున్నారు. నూతనంగా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. వెంకట్ రెడ్డి ప్రతి నిమిషం ప్రజా సమస్యల పరిష్కారంకై మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఎంత బిజీగా ఉన్న నా పని ప్రజలకు సేవలు చేయడమే అని నమ్మిన అధికారిగా మున్సిపల్ ప్రజల మనన్నలు పొందుతున్నారు. కాగా సూర్య దినపత్రికలో బుధవారం నాడు ప్రచురితమైన చీకట్లో అంబెద్కరుడు అనే శీర్షికపై దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి స్పందించారు. చీకట్లో ఉన్న కీసర ప్రధాన చౌరస్తా సమస్యలపై అరా తీశారు. అక్కడ నెలకొన్న సమస్యలు, వాహనాల దారుల ఇబ్బందులు, సిసి కెమెరాల సమస్యలులై వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ


సూర్య
www.suryaa.com
16 Jul 2025 - Page 1

చీకట్లో అంబేడ్కరుడు...

▸▸ కీసర ప్రధాన చౌరస్తా మొత్తం చిమ్మ చీకటి ▸▸ రాత్రి సమయాల్లో ఎపుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయం ▸▸ దుకాణదారుల పుణ్యమాని ఆ కాసింత వెలుగు
▸▸ సమస్య పరిష్కరించాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌ను కోరుతున్న కీసరవాసులు

**కీసర,మేజర్ న్యూస్,(జూలై 15):** ప్రపంచంలోనే భారతదేశానికి ఓ వెలుగును తీసుకువచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ నేడు అధి .కారుల నిర్లక్ష్యంకు కీసరలో చీకట్లో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. మిగతా 3లో




తీసుకుంటునట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసిన కమిషనర్ శనివారం కీసర ప్రధాన చౌరస్తలోని అంబేద్కర్ విగ్రహం వద్దనున్న హై మాస్ట్ లైట్స్ కి మరమ్మతులు చేపించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు కీసర ప్రజలు ఇటు సూర్య దినపత్రిక కు, అటు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నూకల వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
20 జూలై 2025

# మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు
- భవన నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలి
- ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి
- చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) :**
మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం వాటిల్లకుండా ఇంటి పన్నులు, గృహ నిర్మాణ అనుమతులు తప్పక తీసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. శనివారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ....

12గ్రామపంచాయతీలతో చేవెళ్ల మున్సిపాలిటీ ఏర్పడిందని, మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీలోని రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కమలనగర్, టీచర్‌కాలనీలో వివిధ సమస్యలపై పర్యటించడం జరిగిందన్నారు. ఆ కాలనీల్లో చాలా వరకు అక్రమ నిర్మాణాలు తమ దృష్టికి వచ్చాయని, మున్సిపాలిటీ నుంచి భవన నిర్మాణ అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని చెప్పారు. అక్రమ నిర్మాణాలను నిర్మించిన వారిని ప్రశ్నిస్తే సింపుల్‌గా సమాధానం చెప్పుతున్నారని, అక్రమ నిర్మాణాలు నిర్మించిన వారిలో వృత్తి వ్యాపారస్తులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు



కూడా ఉండడం శోచనీయమన్నారు.

గతంలో నిర్మించిన గృహాలకు ఇంటి నెంబర్లు లేకుండా, అస్సెస్మెంట్లు చేయకుండా, ఆస్తి పన్నులు చెల్లించకుండా చాలా వరకు ఇండ్లు ఉన్నాయన్నారు. పురాతన ఇళ్లు కూల్చి బహుళఅంతస్తుల భవనాలు నిర్మించుకున్న వాటికి కూడా ఆస్తి పన్ను రివిజన్ చేయకపోవడంతో మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందన్నారు. పట్టణాల్లోని వ్యాపారులు, షాప్ యజమానులు ఎలాంటి లైసెన్స్ పొందకుండా, పన్నులు చెల్లించకుండా వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా తప్పక అనుమతి తీసుకుని పనులు మొదలుపెట్టాలన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టి మున్సిపాలిటీ ఆర్థిక నష్టానికి పాల్పడి ఎలాంటి ప్రయత్నాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తామన్నారు. చిరువ్యాపారులతో పాటు ప్రతి వ్యాపార సంస్థ తప్పక లైసెన్స్ తీసుకోవాలని, కొత్తగా నిర్మించిన ఇళ్లకు, పాత ఇళ్లకు ఇంటి పన్నులు స్వచ్ఛందంగా చెల్లించాలని అన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రకాల ఆదాయాలకు నష్టం వాటిల్లకుండా ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

# విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ







మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 19): మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ ప్రైమరి స్కూల్ విద్యార్థులకు ఎ.వి.ఓ.పి.ఏ ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పుప్పాలగూడ యూనిట్ సభ్యులు అందరూ కలిసి విద్యార్థులకు ఉచితంగా బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, రాష్ట్ర కార్యదర్శి కంచం నాగరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, రంగారెడ్డి జిల్లా తూర్పు మహిళా విభాగం అధ్యక్షులు గజ్జల స్రవంతి పాల్గొని 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దారం భనుచందర్, యుగేందర్, గూడెట్టి బాలస్వామి, ఎం.రాములు, దారం మల్లయ్య, బచ్చు రాము, కె.నరేంద్ర, మూర్తి, భాస్కర్, మల్లేష్, మణికంఠ, గుబ్బా నరేష్, కె. ప్రకాశ్, వంశీకృష్ణ, టి. బాలరాజు, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును ధ్వంసం చేసిన వారిపై తాసీల్దార్‌కు ఫిర్యాదు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 19):**
కేశంపేట మండలం పోల్కోనిగుట్టతండా పరిధిలోని సర్వే నెంబర్లు 40,41, 42,43,44 మరియు 301లలోని వివిఆర్ వెంచర్‌లో గ్రామ పంచాయితికి ఇచ్చిన 10 శాతం భూమికి ఏర్పాటు చేసిన రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు తాసీల్దార్ ఆజం అలీకి ఫిర్యాదు చేశారు. వెంచర్‌లో గ్రామ పంచాయితికి ఇచ్చిన 10 శాతం భూమిలో అధికారులు పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వెంచర్‌కు సంభంధించిన కొందరు వ్యక్తులు పల్లెప్రకృతికి ఏర్పాటు చేసిన రోడ్డును ధ్వంసం చేసిన దాని పక్కనే కొంత భూమిని వేరొకరికి అమ్మకం చేశారు. రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని పల్లెప్రకృతి వనం రోడ్డు పరిరక్షించాలని వినతి పత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన తారాసింగ్, భాస్కర్, జీవన్, రవి, రాజేష్, సాయి కుమార్, పవన్, శ్రీను, రాజేష్, రాకేష్, అఖిల్‌లు పాల్గొన్నారు.



పల్లె ప్రకృతివనం రోడ్డు పరిరక్షించాలని తాసీల్దార్‌కి ఫిర్యాదు చేస్తున్న పోల్కోనిగుట్టతండా గ్రామస్తులు

# డిగ్రీ, పీజి అడ్మీషన్లకై నేరుగా సంప్రదించండి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 19): షాద్‌నగర్ గిరిజన గురుకుల డిగ్రీ, పీజి కళాశాలలో స్పాట్ అడ్మీషన్ పొందేందుకు నేరుగా తమను సంప్రదించాని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థినులు కళాశాలలో మిగిలిఉన్న బీకాం (కంప్యూటర్ సైన్స్), ఎంపీసీఎస్, బీజెడ్‌సి, ఎంజెడ్‌సి, ఎంపిసి, ఐఎంఎస్‌సి (ఇంటిగ్రేటెడ్ పిజి) కోర్సులలో సీట్ల కోసం ఫోన్‌నెంబర్లు 9885003390, 9703441345, 6305051490 లను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 19):**
తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో ఈ సంవత్సరం కొత్తగా ప్రారంభమైన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు ఘనంగా ఉత్సాహంగా జరిగాయి. భవిష్యత్తు తరం నాయకులంతా స్కూల్ నుండే తయారవుతారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్లోక విద్యా సంస్థల చైర్మన్ బిట్లా శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రక్రియ ద్వారా విద్యార్థి కౌన్సిల్‌ను ఎన్నుకొని, ఎన్నికైన విద్యార్థులను కౌన్సిల్ లీడర్స్‌గా నియమించి శనివారం వారితో ప్రమాణ స్వీకారం జరిపించామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చింతల మనీష్ తెలిపారు. ఎన్నికైన కౌన్సిల్ సభ్యులకు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో పాటు డైరెక్టర్ తేలుకుంట్ల శ్రీనివాస రెడ్డి బ్యాడ్జ్‌లను ప్రధానం చేశారు. ఎన్నికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సుమోనా సింగ్ ప్రమాణం చేయించి బాధ్యతలను వివరించారు. ఎంతో ఉత్సాహంగా



శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు

కొనసాగిన ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఫాతిమా షబ్నం, చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్ సనర్ అరుణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిలకమర్రి కేసులో నిందితుల అరెస్టు

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 19):**
వ్యక్తిపై దాడి చేసి గొంతు కోసిన కేసులో నిందితులను షాద్‌నగర్ పోలీసులు రిమాండ్ కు తరలించారు. వివరాలిలా ఉన్నాయి.. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిలకమర్రి గ్రామంలో బోనాల పండగ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుకునే సమయంలో గ్రామానికి చెందిన హ రికృష్ణారెడ్డి గ్రామస్థుల సమక్షంలోనే రవిందర్ రెడ్డి అనే వ్యక్తిపై పరుషంగా ప్రవర్తించాడు.

ఈ విషయంలో రవీందర్ రెడ్డి గ్రామంలో బోనాల పండగ జరుపుకుంటున్న తరుణంలో ఎలాంటి అల్లర్లు జరగకండా షాద్‌నగర్ పోలీసులకు జరిగిన సంఘటన గురించి సమాచారమిచ్చాడు. దీంతో పోలీసులు హరికృష్ణా రెడ్డితో పాటుగా అతని తండ్రి బాల్‌రెడ్డిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి పండగపూట గొడవలు చేయవద్దని, అనవసరంగా అల్లర్లకు దిగితే చట్టప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. అదే విషయాన్ని మనసులో పెట్టుకున్న బాల్‌రెడ్డి చిన్న కుమారుడు శివకృష్ణా రెడ్డి బోనాల పండగ రోజున రవిందర్ రెడ్డిని వెనక నుండి పట్టుకుని బ్లేడుతో గొంతు కోశాడు. తీవ్ర గాయాలపాలైన రవీందర్ రెడ్డిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై ఫిర్యాదు స్వీకరించిన షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దాడికి కారణమైన నిందితులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు అందజేత

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 19):**
కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో ఇంటర్, 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం సీడ్స్ ఫార్మ్ సంస్థ ఎండి డాక్టర్ కిషోర్ నగదు ప్రోత్సహాకాలను అందజేశారు. ఇంటర్‌లో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన చైతన్య, పాత్లావత్ ప్రియాంక, నేనావత్ ఊర్మిళలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున, 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన వలకొండ అఖిల్‌కు 5 వేలు నగదును అందజేసి అభినందించారు. డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ ఇక ముందు ఉన్నత చదవుల్లో కూడా మంచి మార్కులతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పల్లె బాలీశ్వర్, శేఖర్‌రెడ్డి, శ్యామ్, పాపయ్య, అంజయ్య, మరియు సీడ్స్ ఫామ్స్ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొండారెడ్డిపల్లిలో విద్యార్థులకు నగదు ప్రోత్సహాకాలను అందజేస్తున్న సీడ్స్ ఫార్మ్ ఎండి డాక్టర్ కిషోర్, గ్రామస్తులు

# ప్రజా భాగస్వామ్యంతో పురపాలన - కమిషనర్ వెంకట్ రెడ్డి

● వంద రోజుల ప్రణాళికలో భాగంగా దమ్మాయిగూడలో విస్తృత కార్యాచరణ- ఆకర్షణగా మహిళల ఉత్పత్తుల ప్రదర్శన



మెప్మా మహిళలు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనలను తిలకుస్తున్న కమిషనర్..

**కీసర,మేజర్ న్యూస్, (జూలై 19):** "ప్రజా భాగస్వామ్యంతోనే పురపాలన విజయవంతమవుతుంది. ప్రతి స్థాయిలో ప్రజల చొరవ, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అభివృద్ధికి కీలకం," అని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ చేతులతో తయారు చేసిన ఉత్పత్తులు, పిండివంటలు, తెలంగాణ ఆహార పదార్థాలను ప్రదర్శించగా, అమ్మకాలు



భువన్ యాప్ ద్వారా ఇళ్ల సర్వే చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

విజయవంతంగా సాగాయి.

**కార్యక్రమంలో భాగంగా:**

- కాలనీల్లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణపై ఇంటింటికీ అవగాహన కల్పించారు.
- తడి-పొడి వ్యర్థాల వేరు చేయడం, గృహస్థాయిలో కంపోస్టింగ్ ప్రోత్సాహం ఇచ్చారు.
- సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మైక్ ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించారు.
- రోడ్లపై చెత్త తొలగింపు, పొదల తొలగింపు, మురికినీటి కాలువల శుభ్రత, ఓపెన్ నాలాల పూడిక తొలగింపు చేపట్టారు.
- పోచమ్మ గుడికి వెళ్లే రోడ్డులో గుంతలను మొరంతో పూడ్చారు.
- జంతు జనన నియంత్రణ కార్యక్రమంలో స్టెరిలైజేషన్, టీకాల కార్యక్రమాలు నిర్వహించారు.
- వాణిజ్య లైసెన్సుల పరిశీలన చేశారు.
- భువన్ యాప్ ద్వారా ఆస్తుల సర్వేను మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేశం తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమాలలో డీఈఈ బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేశం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసులు, కార్యాలయ సిబ్బంది,మెప్మా మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## "కొత్తగా విధుల్లో చేరనున్న అధికారులు బాధ్యతాయుతంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి"

### వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 19):జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి మరియు శాంతిభద్రతల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. నూతనంగా విధుల్లో చేరనున్న సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ ఐ) అధికారులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన వారికి పలు సూచనలు చేశారు. ఇటీవల జిల్లాకు కేటాయించబడిన 15 మంది ప్రొబేషనరీ సబ్-ఇన్‌స్పెక్టర్ (పి ఎస్ ఐ) అధికారుల విజయవంతమైన శిక్షణ పూర్తైన సందర్భంగా వారికి పోస్టింగ్‌లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా నూతన ఎస్ఐ లతో కలిపి మొత్తం 35 మంది సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ ఐ) అధికారులకు స్థానాచలనం (ట్రాన్స్‌ఫర్లు) చేసినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ..., "మీరు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి. వారి సమస్యలను సానుకూలంగా వింటూ, చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేయాలి. బాధ్యతాయుతంగా, నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి" అని తెలిపినారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి నమ్మకాన్ని చూరగొనాలని, తద్వారా పోలీసు-ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా, జిల్లాలో నేరాలను నియంత్రించడంలో మరియు శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఉద్ఘాటించారు. సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిరంతరం శిక్షణ పొందుతూ, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కూడా సూచించారు. విస్తృతమైన శిక్షణ పొందిన ఈ 15 మంది పి ఎస్ ఐ అధికారులు జిల్లాలోని వివిధ పోలీస్




స్టేషన్లలో తమ విధులను నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో ఈ యువ అధికారుల సేవలు ఎంతో కీలకమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వారి రాకతో జిల్లా పోలీసు విభాగం మరింత బలోపేతం అవుతుందని ఆయన చెప్పారు. కొత్తగా పోస్టింగ్‌లు పొందిన పి ఎస్ ఐ అధికారులు మరియు స్థానాచలనం పొందిన ఎస్ ఐ అధికారులు అందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా(డిటిసి) అదనపు ఎస్పీ పివి మురళీధర్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు, నూతన ఎస్ఐ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు....

### 540 గ్రాముల గంజాయి స్వాధీనం

వికారాబాద్,మేజర్ న్యూస్ (జూలై 19):ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద 540 గ్రాముల ఎండు గంజాయిని వికారాబాద్ ఎక్సైజ్ పోలీసులు. జిల్లా ఎక్సైజ్ టాస్కోఫోర్స్ సిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు వికారాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో మొల్ల తాజోద్దీన్ (31) ఇంట్లో తనిఖీ చేయగా 540 గ్రాముల ఎండు గంజాయి లభించింది. ఈ మేరకు 540 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఎండు గంజాయి విక్రయిస్తున్న తాజోద్దీన్ను అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడులలో ఎస్ఐ ప్రేమ్ కుమార్ రెడ్డి, సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, హను మంతు, రవికిరణ్, మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు అందజేసే ఉపకరణాల దరఖాస్తుల పరిశీలన...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 19):** జిల్లా మహిళా, శిశ, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శనివారం దివ్యాంగులకు అందజేసే ఉపకరణాల కోసం చేసిన దరఖాస్తు లను పరిశీలించారు. ఈ మేరకు 210 మంది దివ్యాంగులకు సంబంధించి ధ్రువపత్రాలను జిల్లా కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. అర్హత కలిగి, ఎంపికైన వారికి త్వరలోనే ఉపకరణాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిడబ్లుఓ కృష్ణవేణి, అధికారిని, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## "ఎస్‌సి విద్యార్థులు దరఖాస్తు చేయండి

- ఉపకార వేతనాల గడువు సెప్టెంబర్ 30 వరకు

" : జిల్లా అధికారి జి. వినోద్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూలై,19): పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాల దరఖాస్తు ప్రక్రియను గడువులోపు పూర్తి చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ సూచించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి, జిల్లాలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న ఎస్‌సి విద్యార్థులు సెప్టెంబర్ 30, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ప్రకటనలో, ఈ విద్యాసంవత్సరంలో కళాశాలలో కొత్తగా ప్రవేశం పొందిన వారు కొత్తగా రిజిస్ట్రేషన్, గత సంవత్సరం నుంచే చదువును కొనసాగిస్తున్నవారు రెన్యువల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందుకోసం విద్యార్థులు https://www.tgepass.cgg.gov.inవెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. అర్హులైన విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కళాశాలల ప్రిన్సిపాల్‌లదని పేర్కొన్నారు. డిజిటల్ కీ అవసరమైతే కళాశాల యాజమాన్యం జిల్లా ఎస్‌సి అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చుని జి.వినోద్ కుమార్ సూచించారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ...

### డిసిసి ప్రధాన కార్యదర్శి ఆజిమ్ పటేల్




**పూడూర్, మేజర్ న్యూస్( జూలై19):** ఏళ్ల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజల కల సహకారం అయిందని,డిసిసి ప్రధాన కార్యదర్శి అజీమ్ పటేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామపంచాయతీ లో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూడు,గూడు లేని మనిషి,పల్లె ఉండకూడదని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లతో ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద,ధనిక తేడాలు లేకుండా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ హసీబ్, నాయకులు జాయెద్, మహిళా నాయకురాలు బాలమణి,ఖలీల్ ఖాన్,సిరాజ్, శెట్టి రాజ్ కుమార్,నరేష్ కైజర్ యువజన సంఘాల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

● తెలంగాణలో ఇందిరమ్మరాజ్యం ఇందిర మహిళా శక్తి సంభురాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి మహిళ సంఘాల సభ్యులకు రుణాల పంపిణీ






**ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 19):** కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, తెలంగాణలో ఇందిరామరాజ్యం వచ్చిందని దీనిని కాపాడుకునే బాధ్యత మహిళలదేనని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ని శ్రీ లక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల లో భాగంగ రంగారెడ్డి జిల్లా డి ఆర్ డి ఏ పిడి శ్రీలత అధ్యక్షతన ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాలకు చెందిన 2790 స్వయం సహాయక సంఘాలకు గాను బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 2,29,62,948 కోట్ల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను, అదేవిధంగా ఇన్సూరెన్స్ బాండ్లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిడి శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు, తెలంగాణలో ఇందిరామరాజ్యం వచ్చిందని దీనిని కాపాడుకునే బాధ్యత మహిళలదేఅని, ప్రతి వ్యాపారంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతోనే అమలు చేస్తున్నట్లు తెలిపారు మహిళలు లేకుంటే ప్రపంచమే లేదని ఆయన అన్నారు, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు మహిళలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వారి పేరు మీదనే ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో ఎవ్వరికి ఒక్క రేషన్ కార్డు, ఒక్క పక్కా ఇల్లు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతి కాలంలోని తమ ప్రభుత్వం అర్హులకు రేషన్ కార్డులు అందజేసిందని ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు, ప్రజా ప్రభుత్వం 6,500 కోట్ల వడ్డీలు కట్టడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోచేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకే ఆరోపణలని గత ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం చేపట్టిందని రాబోవు రోజుల్లో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువకానున్నట్లు ఆయన వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ,ఇందిరమ్మ ఇండ్లు ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేయని అభివృద్ధిని కూడా ఈ ప్రభుత్వం చేసి చూపిస్తుందని అది తమ బాధ్యతగా మరింత ఉత్సాహంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం గత ప్రభుత్వం మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించడం జరిగిందని అదేవిధంగా నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం, ఖానాపూర్ గ్రామ శివారులో 200 కోట్లతో 25 ఎకరాలలోయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టి నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంజూరు చేసిందని త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మండలంలో మహిళా సమైక్య సంఘాల కోసం డ్వాక్రా భవనాలు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు, మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం కు పైగా రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అంతకుముందు సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేను మహిళా సంఘం సభ్యులు బోనాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లీలా కుమారి, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కిషన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నిట్ట నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, తాళ్ల రవి, యాదయ్య గౌడ్, రమేష్,కండెరంగయ్య, మా అన్నయ్య, జగన్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, తెల్గమల్ల జగన్, మానయ్య, దారెడ్డి అంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ నాయక్, మెకానిక్ బాబా, ఏపీఎంలు, సీసీలు, వివో ఏ లు, నాలుగు మండలాల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుదాం

●ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ



**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 19):** ప్రతి బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందామని ప్రధానోపాధ్యాయులు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శనివారం మండలంలోని నేదునూరు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ.. చెట్టు ప్రగతి మెట్లని, నేడు నాటి మొక్కలు భవిషత్ తరాలకు వన సంపదగా ఉపయోగపడుతుందని అన్నారు. మొక్కలతో వాతావరణంలో వేడిని తగ్గించి ఆక్సిజన్ ఇస్తాయని విద్యార్థులు తమ ఇంటి పరిసరాలు, వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయమోహన్‌రెడ్డి,శాంత కుమారి,కౌసల్య, శ్రీవాణి, గిరిజ, కరుణాకర్,పీడీ అబ్దుల్లా, డాక్టర్ బషీర్, హసునోద్దిన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

పులిమామిడిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 19):** తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయలు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో వడ్డిలేని ఋణాలు, మహిళలకు 500 గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నందున మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు శనివారం పులిమామిడి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో బానూరి నరేందర్‌రెడ్డి, బుక్క పాండురంగారెడ్డి,మొగుల రమేష్, మంగలి మల్లయ్య,పాపగల్ల రవీందర్, వత్తుల నారాయణ, పాపగల్ల మహేందర్, బానూరి గంగాధర్‌రెడ్డి, మహేందర్, శేఖర్, యాదయ్య, ప్రభుదాస్, శవకత్ గౌస్, పాపగల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో బోనాల సంబరాలు

– ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాటలు



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెన వార్డు సమీపంలోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు ఉత్సహంగా బోనాలను తయారు చేశారు. విద్యార్థులు పోతురాజుల వేషాదారణలతో ఆకట్టుకున్నారు. బోనాల పండుగ సంబరాల సందర్భంగా పాఠశాల ఆవరణం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థినీ,విద్యార్థు లు ఆటపాటలతో అలరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ శశిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులకు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలిపేం దుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బోనాల పండుగ మన తెలంగాణ ప్రజల ఉనికిని, ఐక్యమత్యాన్ని చాటుతుందన్నారు. బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు..నైపుణ్యం వివిధ రంగాలలో సైతం పెంచుకోవాలి

● న్యూ మాస్టర్ మైండ్ కాలేజి ఐఐటి విద్యార్థికి మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఆర్థిక సహాయం ● న్యూ మాస్టర్ మైండ్స్ కళాశాల అకాడమిక్ అచివ్ మెంట్ అవార్డ్స్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 19): విద్యార్థులకు మామూలు కోర్సులతోపాటు నైపుణ్యం వివిధ రంగాలలో సైతం పెంచుకోవాలని విచ్చేసిన అతిథులు అన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల ఫంక్షన్లో న్యూ మాస్టర్ మైండ్ నిర్వాహకుల ఆధ్వర్యంలో 2025 ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై, ఈ సందర్భంగా రాష్ట స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేశారు. సి ఎ ఫౌండేషన్ కోర్సు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పారిజాత చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఐఐటి ధనబాద్ లో ప్రవేశం పొంది ఆర్థికంగా వెనుకబడిన నవీన్ కుమార్ తండ్రి గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించారని విషయం తెలుసుకొని వెంటనే ఆ విద్యార్తికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముందుగా న్యూ మాస్టర్ మైండ్స్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు మాములు కోర్సులతో పాటు నైపుణ్యం వివిధ రంగాలలో సైతం పెంచుకోవాలన్ని సూచిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యలో రాణించడంతో పాటు అన్ని రంగాలలో రాణించేందుకు కావలసిన కోర్సులను నేర్చుకోవడం అలవర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా స్ఫూర్తి కాలేజీల సీఈవో హోలీదర్ రెడ్డి విద్యార్థులకు చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం చేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి వారి బంగారు భవిష్యత్తుకు సహకారం అందిస్తున్న వారి సేవ దృక్పథం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, హోలి ధర్ రెడ్డి, సీఈఓ స్ఫూర్తి కాలేజీ గ్రూప్స్, కళాశాల చైర్మన్ డా.. జగన్మోహన్ రావు, సెక్రెటరి డా.. పాండు, డైరక్టర్స్ నాగేంద్ర, లక్పతి, బాలాజీ, కామర్స్ హెడ్ శ్రీధర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, గిరి ముదిరాజ్, కాలేజి ప్రిన్సిపల్స్ నవనీత, శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు...

- ఒకే సారి 35 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- సీనియర్ ఎస్ఐలను తప్పించి ప్రొబేషనరీ ఎస్ఐలకు పోస్టింగ్స్
- స్థానిక సంస్థల ఎన్నికలను ప్రొబేషనరీ ఎస్ఐలు హ్యాండిల్ చేయగలరా....?




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 19): వికారాబాద్ జిల్లాలో భారీగా ఎస్ఐలను బదిలీ చేస్తూ మల్టీ జోన్ -2 ఇంచార్జ్ ఐజీ, డి ఐ జి తాఫ్సీర్ ఇక్బాల్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.ఒకే సారి జిల్లాలో పనిచేస్తున్న 35 మంది ఎస్ఐలను బదిలీ చేశారు.జిల్లాలోని మేజర్ పోలీస్ స్టేషన్లలో సీనియర్ అధికారులను తప్పించి ప్రొబేషనరీ ఎస్ఐలకు పోస్టింగ్స్ ఇచ్చారు.అతి త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రొబేషనరీ ఎస్ఐలు హ్యాండిల్ చేయగలరా అనే విషయాన్ని పులువురు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా జిల్లాలో ఇటీవల ఎస్ఐ లుగా బాధ్యతలు నిర్వర్తించిన దారూర్ ఎస్ఐ అనిత,పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, నవాబు పేట ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ లు ఏడాది పూర్తి కాకముందే బదిలీ కావడం గమనార్హం. కొడంగల్ ఎస్ఐ గా పనిచేస్తున్న కే.గోపాల్ ను దారూర్ ఎస్ఐ -2 గా, వెయిటింగ్ లో ఉన్న కే.స్వామి దాసును వికారాబాద్ సిసిఎస్ కు, వెయిటింగ్ లో ఉన్న ఎంఏ.సాజిద్ ను కరణ్ కోట్ ఎస్ఐ -2 గా, వెయిటింగ్ లో ఉన్న వై.యాదగిరి ని డిటిసికి అటాచ్ చేస్తూ దుద్యాల ఎస్ఐ గా, వికారాబాద్ ఎస్ఐ గా పనిచేస్తున్న వి.శ్రీశైలం యాదవ్ ను వి ఆర్ కు, దోమ ఎస్ఐ గా పనిచేస్తున్న జి.ఆనంద్ కుమార్ ను వికారాబాద్ పిసిఆర్ కు, వెయిటింగ్ లో ఉన్న కదల వేణు కుమార్ ను పెద్దేముల్ ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న సున్నం రాఘవేందర్ ను దారూర్ ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న రమావత్ శ్వేతను వికారాబాద్ మహిళ పీఎస్ కు, వెయిటింగ్ లో ఉన్న గరిదేగామ పుద్విక్ ను నవాబు పేట ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న కాళ్లపల్లి విఠల్ ను యాలాల ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న పోగుల శ్రీశైలంను దోమ ఎస్ఐగా, వెయిటింగ్ లో ఉన్న మర్పల్లి ప్రవీణ్ కుమార్ ను వికారాబాద్ ఎస్ఐ -2 గా, వెయిటింగ్ లో ఉన్న బంగారు రాజ్ కుమార్ ను దౌల్తాబాద్ ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న జి. పుష్పలత ను వికారాబాద్ ఎస్బి, వెయిటింగ్ లో ఉన్న వడిత్య వసంత్ జాదవ్ ను తాండూరు -2 ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న బర్దిపూర్ మోహనకృష్ణ ను పరిగి ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న మర్పల్లి మీనాక్షిని వికారాబాద్ పిసిఆర్ కు, వెయిటింగ్ లో ఉన్న రాథోడ్ వినోద్ ను కరణ్ కోట్ ఎస్ఐ గా, వెయిటింగ్ లో ఉన్న ఎండి. నుమన్ ఆలిని బషీరాబాద్ ఎస్ఐగా, వెయిటింగ్ లో ఉన్న శ్వేత ను భరోసా కేంద్రం కు, దారూర్ ఎస్ఐగా పనిచేస్తున్న బి.అనిత ను వికారాబాద్ మహిళ పీఎస్ కు,బొంరాస్ పేట్ ఎస్ఐ గా పనిచేస్తున్న అబ్దుల్ రావూఫ్ ను మర్పల్లి ఎస్ఐ గా,నవాబు పేట ఎస్ఐ గా పనిచేస్తున్న అరుణ్ కుమార్ ను వీఆర్ కు,పరిగి ఎస్ఐ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ ను వీఆర్ కు, దౌల్తాబాద్ ఎస్ఐ గా పనిచేస్తున్న ఏ.రవి గౌడ్ ను సిసిఎస్ కు, కరణ్ కోట్ ఎస్ఐ గా పనిచేస్తున్న పి.విఠల్ రెడ్డిని సిసిఎస్ కు , యాలాల ఎస్ఐగా పనిచేస్తున్న కే. గిరన్నను వికారాబాద్ -1 ఎస్ఐ గా, బషీరాబాద్ ఎస్ఐ గా పనిచేస్తున్న పి. శంకర్ ను సిసిఎస్ కు, పెద్దేముల్ ఎస్ఐ గా పనిచేస్తున్న ప్రశాంత్ వర్ధన్ ను కొడంగల్ -2 ఎస్ఐగా, నారాయణ పేట్ విఆర్లో ఉన్న ఎస్ఐ బాల వెంకట రమణను బొంరాస్ పేట్ ఎస్ఐగా, విఆర్లో ఉన్న నాగేందర్ను పరిగి -2 ఎస్ఐ గా, వీఆర్ లో ఉన్న ముద్ అంబార్య ను తాండూరు పట్టణ పీఎస్కు,వీఆర్లో ఉన్న శ్రీనివాస్ ను బషీరాబాద్ -2 ఎస్ఐ గా,వికారాబాద్ ఎస్ఐగా పనిచేస్తున్న సత్యనారాయణ రాజును యాలాల -2 ఎస్ఐగా బదులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎంబీసీ నిరుద్యోగులకు శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

**- జిల్లా అధికారి ఝాన్సీ రాణి**

మేడ్చల్,జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 19):
జిల్లాలోని ఎంబీసీ యువతకు మేలు చేయడమే లక్ష్యంగా ప్లేస్మెంట్ హామీతో ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునే గడువును జూలై 22వ తేదీ వరకు పొడిగించినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి టి. ఝాన్సీ రాణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ నాలుగు రోజుల శిక్షణలో సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, రెజ్యూమ్ తయారీ, కమ్యూనికేషన్ అభ్యాసం, మాక్ ఇంటర్వ్యూలు, ఆత్మవిశ్వాసం పెంపు, మానసిక అభివృద్ధి వంటి అంశాలు ఉంటాయి. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజనం, వసతి సదుపాయాలు కూడా ఉచితంగా కల్పించనున్నారు.

**అర్హతలు:**
- వయస్సు: 21 నుండి 30 సంవత్సరాలు
- విద్యార్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
- ఆధార్ కార్డు
- ఎంబీసీ 36 కులాలకు చెందిన కుల ధృవీకరణ పత్రం
- ఆదాయ ధృవీకరణ పత్రం
- గ్రామీణ ప్రాంతానికి రూ.1.5 లక్షలు, పట్టణానికి రూ.2 లక్షల లోపు



అభ్యర్థులు tgobmms.cgg.gov.in వెబ్సైట్ ద్వారా జూలై 22 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు పత్రంతో పాటు అవసరమైన ధృవపత్రాలను జతచేసి, జూలై 24 సాయంత్రం 5 గంటల లోపు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు.ఈ శిక్షణ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలియజేస్తూ, జిల్లాలోని ఎంబీసీ యువతీ యువకులు తప్పక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఝాన్సీ రాణి సూచించారు.

# మోడరన్ విద్యకు ఏఐ మార్గం: చామకూర మల్లారెడ్డి

**● కండ్లకోయలో 'ఏఐ భారత్ ఉత్సవ్-2025' ఘనంగా విద్యార్థులు కాలయాపనకు బదులుగా ఏఐతో ప్రగతిపథంలో సాగాలి**



**మేడ్చల్ ,మేజర్ న్యూస్ (జూలై,19):**
సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో 'ఏఐ భారత్ ఉత్సవ్ -2025' శనివారం కళాశాల ఆడిటోరియంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు.ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) వినియోగంలో ప్రపంచ దేశాలు ముందున్నాయని, భారత్లోనూ అదే దిశగా విద్యార్థులు సాగాలన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ అభ్యాసాన్ని మెరుగుపరుచుకోవాలని, కాలయాపనకు ఆస్కారం లేకుండా ప్రతిభను వెలికి తీసుకోవాలని సూచించారు."ఏఐ ఓ అద్భుతం. చిన్న వయసులోనే లక్ష్యాలను చేరుకునేలా నిరంతరం కృషి చేయాలి," అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, మేనేజ్మెంట్ సభ్యుడు శ్రీశైలం రెడ్డి, సీఈఓ అభినవ్ రెడ్డి, రీత్విక రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా....

## మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పొన్నాల్ గ్రామస్తులు

**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జులై 19):** మూడు చింతలపల్లి పురపాలక సంఘం పొన్నాల్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై శనివారం పొన్నాల్ గ్రామస్తులు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... పొన్నాల్ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వీధి దీపాలు, సిసి రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశాము.దానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలోనే గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని అన్నారు.కలిసిన వారిలో శామీర్ పేట మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రాయి శ్రీకాంత్ రెడ్డి,రాగిరి మురళి గౌడ్, కావాలి రాహుల్ ముదిరాజ్, జాప సాయి, చరణ్ ఉన్నారు.

## తుర్కపల్లి విజేత టెక్నో స్కూల్లో ఘనంగా బోనాలు...



అమ్మవారికి హారతి ఇస్తున్న పాఠశాల టీచర్స్

**శామీర్ పేట, మేజర్ న్యూస్( జులై 19):** మేడ్చల్ జిల్లా అలియాబాద్ పురపాలక సంఘం తుర్కపల్లి గ్రామంలోని విజేత టెక్నో స్కూల్ లో ఆషాడ మాసంలో జరుపుకునే బోనాల పండుగను పాఠశాల యజమాన్యం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...... సంస్కృతి సాంప్రదాయాలను మరవకూడదని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరుంధతిలో అదిరిపోయిన బోనాల జాతర

**- పోతురాజుల నృత్యాలతో పండుగ వాతావరణం**



పాఠశాలలో..బోనాల ఉత్సవం..

**కీసర,మేజర్ న్యూస్, (జూలై,19):**
కీసరలోని అరుంధతి పాఠశాలలో బోనాల పండుగ శనివారం కన్నుల పండువగా నిర్వహించబడింది. విద్యార్థులు త యారు చేసిన బోనాలతో బోనాల సమర్పణ, పోతురాజు విన్యాసాలు, సాం స్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణం పండుగ మండపంలా మారిపో యింది.విద్యార్థినీ విద్యార్థులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పి స్తూ, నృత్య గీతాలతో సందడి చేశారు. "బోనాలు కరుణించమని" ప్రార్థనలు చేస్తూ, సంప్రదాయ పద్దతిలో అమ్మవారిని వేడుకున్నారు.పాఠశాల ఉపాధ్యా యులు ఈ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న మాటాడుతూ,.. "ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భక్తి, సాంస్కృతిక గుణాలు పెంపొందుతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో తెలంగాణ అథ్లెట్ల కీర్తి పతాకం

● న్యూఢిల్లీలో జరిగిన 2వ ఓపెన్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో 6 మంది అథ్లెట్లు మెడల్స్‌తో మెరిశారు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై, 19):** జూలై 15న న్యూఢిల్లీలో జరిగిన 2వ ఓపెన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు అథ్లెట్లు తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో మెరిశారు. స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించి రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఈ యువ అథ్లెట్లు తమ వయో విభాగాల్లో ప్రభావవంతమైన ప్రదర్శన చేశారు.

**అథ్లెట్ల విజయవివరాలు:**

- ఎం. సర్వేష్ – 400 మీటర్లలో స్వర్ణం, 200 మీటర్లలో రజతం (అండర్–16)
- సిహెచ్. గణేష్ – 100 మీటర్లలో స్వర్ణం, 200 మీటర్లలో కాంస్యం (అండర్–16)
- జి. అభినయశ్రీ – 100, 200 మీటర్లలో స్వర్ణ పతకాలు (అండర్%–14)
- బి. సాత్విక్ – 1500 మీటర్లలో కాంస్యం (అండర్–20)
- వి. శ్రీహన్ – 60 మీటర్లలో కాంస్యం (అండర్–10)
- బి. దేవేందర్ – 400 మీటర్లలో కాంస్యం (అండర్–14)



ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి జి. గోపాల్ రావు అథ్లెట్లను, వారి గురువు మరియు మేనేజర్ బురాడి తిరుమల రావును అభినందించారు. అథ్లెట్లను జాతీయ స్థాయిలో ప్రోత్సహించడంలో నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ప్రముఖ సంఘసేవకుడు భాస్కర్ చౌదరి, వైజాగ్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ కుమార్ ముఖ్యపాత్ర పోషించారు. పిల్లలు సాధించిన విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, కోచ్ తిరుమల రావును ప్రత్యేకంగా అభినందించారు. "ఇది మేడ్చల్ జిల్లా యువతకు స్ఫూర్తిదాయకం" అని వారు అన్నారు.

# 108 లో ప్రసవించిన మహిళ...

▶▶ మహిళకు సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బంది



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 19):108 వాహనంలో మహిళ శనివారం ఉదయం ప్రసవించింది. వివరాలిలా ఉన్నాయి. ధారూర్ మండంలోని అంపల్లి గ్రామానికి చెందిన పావనికి పురుటి నొప్పులు రావడంతో 108 కు ఫోన్ చేశారు. 108 వాహనం పావని ఇంటికి చేరుకుని చికిత్స నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కందనెల్లి గ్రామ సమీపంలో పావని పురుటి నొప్పులు తీవ్రం కావడంతో అక్కడే 108 సిబ్బంది పురుడు పోశారు. పావని ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని తాండూర్లోని మాతా శిశు ఆసుపత్రికి తరలించారు 108 సిబ్బంది. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది శివకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయండి

● కలెక్టర్‌కు లేఖ రాసిన ఎంపి,విశ్వేశ్వర్‌రెడ్డి
● వాగొస్తే అంత్యక్రియలు చేయలేం.
● వాగొస్తే ప్రాణాలు అరచేతిలో...



**మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై19)** మండలంలోని సరిపురం వీరన్న వాగొస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని,అంత్యక్రియలు చేయాల్సిన పరిస్థితి దాపురిస్తుందనీ కొద్దిపాటివర్షానికే బ్రిడ్జీ నిర్మాణం లేక వాగు పొంగి పొర్లడంతో మోమిన్‌పేట్ నుండి మర్పల్లి కి వచ్చే వాహాన చోదకులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని ఆయాగ్రామాల ప్రయానికులు తెలిపారు. మండలంలోని సరిపురంకు చెందిన ఓ వ్యక్తి మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం పొంగిపొర్లుతున్న వాగుగుండా శవాన్ని ప్రాణాలను అరచేత పట్టుకుని మొయాల్సి వచ్చిందని పత్రికలలో కథనాలు రావడంతో చేవేళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డిజిల్లా కలెక్టర్‌ప్రతీక్‌జౌన్‌కు తొందరగా బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని లేఖ రాశారు. మండలంలోని పలు గ్రామాలలో బ్రిడ్జీ నిర్మాణాలు లేక తిమ్మాపూర్, షాపూర్,సిరిపురంగ్రామాలలో బ్రిడ్జీ నిర్మాణాలు లేక పలువురు మృత్యువాతకు గురైంది విధితమే. ప్రమాదం జరిగినప్పు నాయకులు మాట్లాడడం మళ్ళీ మరిచిపోవడం మామూలుగా జరుగుతుందని. తొందరగా బ్రిడ్జీనిర్మాణం చెపట్టాలని పలువురు ప్రజలు కూడా కోరుతున్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీకి

# దరఖాస్తు చేసుకోవాలి

– ప్రిన్సిపల్ డా.కాంచనలత

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) :** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కాంచనలత తెలిపారు. విద్యాశాఖ కమిషనర్ సూచనమేరకు హిస్టరీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో బోధన కోసం గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీ పొందిన వారై ఉండాలని, అభ్యర్థులకు కనీసం 55శాతం, ఎస్సీ,ఎస్టీలకు 50శాతం మార్కులు ఉండాలని సూచించారు. నెట్, సెట్, పీహెచ్‌డీ వంటి అధానపు అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. బోధన అనుభావం ఉన్న అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా పరిగణించబడుతారని చెప్పారు. అసక్తి గల వారు తమ ధ్రువపత్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని సూచించారు.

# భూసేకరణ సర్వేకు సహకరించాలి

## ఆర్డీవో జగధీశ్వర్‌రెడ్డి



గ్రామ సభలో మాట్లాడుతూన్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

**మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూలై19):** భూసేకరణ కోసం జరిగే సర్వేకు ప్రజలు సహకరించాలని కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో భూసేకరణ కోసం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాగారెడ్డి పల్లి గ్రామంలో 198 ఎకరాల సీలింగ్ భూమి 55 ఎకరాల పట్టా భూమి భూసేకరణ సంబందించి గ్రామ సభను ఏర్పాటు చేశామని, ప్రజలు అభిప్రాయాలను తెలపాలని కోరారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం వారికి నష్ట పరిహారం వస్తుంద నే విషయాన్ని వివరించామని అన్నారు. ఈ మహేశ్వరం తహశీల్దార్ సైదులు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక మార్పు కోసం స్ఫూర్తి ఆర్గనైజేషన్ కృషి అభినందనీయం

ఘట్‌కేసర్ సిఐ పరశురాం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 19):** శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని సిఐ పి. పరుశురాం అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్ లో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం మనం కార్యక్రమం ద్వారా చేపట్టు పది అంశాలపై రూపొందించిన పోస్టర్ ను శనివారం ముఖ్య అతిథిగా సిఐ పి. పరుశురాం పాల్గొని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్యతో కలసి ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నేడు పౌరులు సామాజిక బాధ్యత మరిచి, స్వార్థం తో జీవిస్తున్నారని అన్నారు. కళ్ళ ముందు ఏమిజరిగిన, తమ చుట్టు ఎలా ఉన్నా, ఎవరైన వచ్చి చేస్తే బాగుంటుంది, చేయాలి అనడం తప్ప తను ఏమి చేస్తున్నాను, తన బాధ్యత ఏమిటనేది మర్చి పోతున్నారని పేర్కొన్నారు. స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. అంతకు ముందు వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ కుల మత వర్గ రాజకీయాలకు అతితంగా శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం మనం నినాదం తో మన ఊరి బడులను మనం బాగు చేసుకోవాలని, మన బడులు మన బాధ్యత, సామాజిక చైతన్యం, పర్యావరణాన్ని పదిలపరుద్దాం భవిష్యత్తుకు భరోసా నిద్దాం, మద్యం మాదకద్రవ్యాల పై యుద్ధం, సైబర్ నేరాలపై సమరం, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రకృతి సేద్యం, పెరటి,మిద్దె తోటలకు ప్రోత్సాహం, భారత రాజ్యాంగంపై అవగాహన, ఓటు హక్కు వినియోగం, ఆహారం వృధా వద్దు, అనార్థుల ఆకలి తీర్చుడమే ముద్దు, మూడ విశ్వాసాలను తరిమి కొడదాం, శాస్త్రీయ అభివృద్ధిని అందిపుచ్చుకుందాం. బాలల హక్కుల పరిరక్షణ అను అంశాలపై క్షేత్ర స్థాయి నుండి ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తు ముందుకు వెల్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు మాట్లాడుతూ స్ఫూర్తి ఆర్గనైజేషన్ అద్వర్యంలో కరోన సమయంలో నిరుపేదలకు నిత్యవసర వస్తులు పంపిణీ చేయడం, వరదల సమయంలో వరదలకు ఇండ్లు మునిగి పోయి ఆకలి దప్పిక లతో ఉన్న ఎంతో మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని, భారత రాజ్యాంగం విలువలను తెలిపే విధంగా గడప గడపకు మన భారత రాజ్యాంగం కార్యక్రమం ఇలా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, శాస్త్రీయ ఆలోచన కలిగిన వ్యక్తులు స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేపట్టు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. జానకిరాం, ఎన్ ఎస్ఎస్ కో అర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూప, ఆర్గనైజేషన్ సభ్యులు మేకల సురేష్, వరికుప్పల లింగస్వామి, అనిల్ కుమార్, మీసాల రాజేష్ కుమార్, రాజు, నాగరాజు, చెన్నయ్య, నరేష్, దశరథ్, సాయి సూరజ్, సంస్కృతి కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలను సందర్శించిన మండల విద్యాధికారి వెంకట్

**దోమ, మేజర్ న్యూస్ (జులై 19)ః**
దోమమండల విద్యాధికారి వెంకట్ దోమ మండల పరిధిలో ని మెట్టు గడ్డ తండా, కిష్టాపూర్, రాకొండ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఎంరోల్మెంట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్కుబుక్స్,యూనిఫామ్ గురించి స్కూల్ వారీగా తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన బేస్ లైన్ టెస్ట్ పరీక్ష నిర్వహించి ఆన్లైన్ ఎంట్రీ చేయడం టాయిలెట్ లేని స్కూల్,కంపౌండ్ వాల్, కిచెన్ షెడ్ వివరాలు గురించి తెలుసుకున్నారు. యూ డైస్' లో స్టూడెంట్స్ టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం,యం డి యం మెస్సేజ్ ,ఎఫ్ ఆర్ యస్ రోజువారిగా పంపాడంయం డి యం మెనూ ఫాల్లో చేయడం, వంట పరికరాలు క్లిన్ చేయడం,సి గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి, టీ ఎల్ యం తో విద్య బోధన చెయ్యాడం, విద్యార్థుల నోట్ బుక్ లో రోజు వారీ కార్యక్రమాలు, లైబ్రరీ బుక్స్ ,జీపీ, ఇపి, ఎఫ్ పి తదితర అంశాలు గురించి రివ్వు చేశారు. కిష్టాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు ఆనంతయ్య ,రఘుపతి రెడ్డి ,సత్యనారాయణ, కిష్టాపూర్ కాంప్లెక్స్ సీఆర్ పీ రెడ్యానాయక్ ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి

## వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్

**వికారాబాద్, మేజర్న్యూస్ (జులై 19)ః**
క్రీడలు మనిషిలోని దేహ దారుడ్యాన్ని పెంచడమే కాక మానసిక ఉల్లాసాన్ని కూడా ఇస్తాయని వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని మిషన్ గ్రౌండ్లో నిర్వహించిన ఎంవిపిఎల్ సీజన్ 1 టోర్నమెంట్ లోగో ను చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. నేటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు అలవాట్లకు బానిసవుతుందని, అలాంటి చెడు మార్గాలలో వెళ్లకుండా క్రీడలకు కూడా సమయాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... నెల రోజుల పాటు కొనసాగే ఈ టోర్నమెంట్.. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు. కిరాక్ బాయ్స్, అనంతగిరిపల్లి దగాడ్స్, రెడ్ సి, ఇన్ఫినిటీ క్రికెట్ క్లబ్, కొత్తగాడి 11, లైబ్రరీ టీమ్ లాంటి 6 టీమ్ ల మధ్య టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




# స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## ఎంఎ యుడి రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావ్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 19)ః వికారాబాద్ పట్టణంలో గల మహాశక్తి చౌరస్తా లో ఉదయం 10:00 గంటల నుండి "స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్" మరియు ఎస్.ఎచ్.జి ఉత్పత్తుల మేళా నిర్వహించారు. ఈ మేళా ఎంఎ యుడి రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావ్ ప్రారంభించారు. స్వయంగా విక్రయదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు వారు తీసుకొచ్చిన ఉత్పత్తుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. వారు ఏవిదంగా మార్కెటింగ్ చేస్తున్నారో కనుకున్నారు. ఈ మేళా ను నిర్వహించినందుకు విక్రయదారులు సంతోషం వ్యక్తం చేయడం తో పాటు ఇలాంటి మేళా నిర్వహిస్తునందున స్వయం సహాయక సంఘాలలో ఉత్పత్తులు తయారు చేస్తున్న సభ్యులు ఆర్థికంగా బలోపేతము అవుతారని అన్నారు. ప్రతి మహిళా రుణాలు తీసుకొని స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్,టి.ఎం.సి ఎం.వెంకటేశ్, ఎస్.ఐ. యేసుదాసు, మెప్మా, మున్సిపల్ అధికారులు - సిబ్బంది, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, స్ట్రీట్ వెండర్స్, మెప్మా ఆర్. పి లు, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.


స్ట్రీట్ ఫుడ్ ఫెస్టవల్ను ప్రారంభిస్తున్న ఎంఎ యుడి రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావ్

# నాగారంలో కోతుల కల్లోలం... ఇండ్లలోకి చొరబడి వీరంగం

- మహిళపై దాడి, వృద్ధులు - చిన్నారుల్ని వదలని ఉన్మాదం
- మున్సిపాలిటీ ఎదుట కాలనీవాసుల ఆందోళన

**కీసర,మేజర్ న్యూస్ (జూలై, 19):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో వెంకటేశ్వరనగర్ కాలనీ వాసులు శనివారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట కోతుల బెడదకు నిరసన గా ఆందోళన నిర్వహించారు. కాలనీలో కోతుల ఉత్పాహం రోజురోజుకూ పెరుగుతూ, ప్రజలకు రోజువారీ జీవితంలో అడ్డంకులు కలిగిస్తున్నదని వారు వాపోయారు.వెంకటేశ్వరనగర్ కాలనీతో పాటు టీచర్స్ కాలనీలో కూడా గత ఐదేళ్లుగా కోతుల బెడద తీవ్రంగా కొనసాగుతోందని స్థానికులు తెలిపారు. కోతులు ఇండ్లలోకి ప్రవేశించి వస్తువులు, తినుబండారాలను ధ్వంసం చేస్తున్నాయని, పిల్లలను, పెద్దలను కరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల ఓ మహిళపై కోతి దాడిచేసి గాయపరిచిన ఘటనలో దాదాపు రూ.60,000 వైద్యం ఖర్చు అయినట్లు పేర్కొన్నారు.ఈ సమస్యపై గతంలో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఫారెస్ట్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పైగా సమస్య రోజు రోజుకూ తీవ్రంగా మారుతుండటంతో, మున్సిపాలిటీ తక్షణ చర్యలు తీసుకుని కాలనీలను ఈ బెడద నుండి విముక్తి చేయాలని వారు కోరుతున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో అక్కల సురేష్ కుమార్, కాసపాక మహేష్, టి. సురేష్, ఎం. శ్రీకాంత్ యాదవ్, ఎన్. యాదిరెడ్డి, టి. నాగరాజ్, పి. సంపత్ కుమార్, వి. వినోద్ కుమార్, బి. రవి కుమార్, ఆర్. సుదర్శన్, ఏ. రామ్ రెడ్డి, గంగాధర్, చేయందాస్ తదితరులు పాల్గొన్నారు.ఇప్పటికైనా స్పందన లభించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.




# నేడు కుల్కచర్ల మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 19):**
నేడు కుల్కచర్ల మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటించనున్నట్లు డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో వారు మాట్లాడుతూ... నేడు మండలంలోని 21 గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విచ్చేయున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, తమ్మలి రాంచంద్రయ్య, జలీల్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన...

- బీసీ గురుకుల్లో సీట్లు పెంచాలి
- పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలి
- బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్ (జూలై 19):** బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు పెంచి,పాఠశాలల్లో అన్నీ సౌకర్యాలు కల్పించాలి అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, మరియు తాండూరు నియోజకవర్గం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు.అలాగే పాఠశాలల్లో సీట్లు పెంచాలి అని ఆయన డిమాండ్ చేశారు. తాండూరు పట్టణ సమీపంలోనీ హైదరాబాద్ రోడ్ మార్గంలో గల మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం నాడు బీసీ సంఘం ప్రతినిధులతో ఆయన సందర్శించారు.ఈ సందర్బంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.... పాఠశాలల్లో ఎన్నో సమస్యలు నెలకొని ఉన్నాయి అని,సొంత భవనాలు లేకపోవడం,సీట్లు పరిమితంగా ఉండడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని అన్నారు.పాఠశాలను సందర్శించిన వారిలో బీసీ సంఘం నేతలు సుకుర్,గడ్డం వెంకటేష్, చారి,నవీన్,సోషల్ మీడియా ఇంచార్జి బస్వారాజ్, రాజు గౌడ్, వివేక్,తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

## తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ప్రసాద్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 19 ): విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. శనివారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో యంపీయూపీఎస్ పాఠశాలను తహసీల్దార్ విజయ్కుమార్తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో వంట గది, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. వంట ఏజెన్సీ నిర్వాహకులు పాత వంట పాత్రలను ఉపయోగిస్తుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన పాత్రలను ఉపయోగించాలని సూచించారు. ప్రతీ రోజు విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనం అందించాలన్నారు.

# మామిడిపల్లి భూములపై మద్ది రాజశేఖర్ రెడ్డి ఆరోపణలు వాస్తవం కాదు

●ప్రెస్టీజ్ కంపెనీ, వైష్ణోయ్ గ్రూప్ యాజమాన్యంపై డబ్బుల డిమాండ్ ●డబ్బులు ఇవ్వకపోతే బ్లాక్మెయిలింగ్ కి పాల్పడుతున్న రాజశేఖర్ రెడ్డి ●గతంలోనే ఎమ్మార్వో, ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి చట్ట ప్రకారం అనుతులు ఇచ్చారు ●తన భార్య మాజీ కార్పొరేటర్ సబిత రాజశేఖర్ రెడ్డిని అడ్డుపెట్టుకొని గ్రామంలో అరాచకాలు ●మద్ది రాజశేఖర్ రెడ్డి బ్లాక్ మేలింగ్ బుద్ధి మారకుంటే తగిన గుణపాఠం చెబుతాం: మాజీ కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 19):**
మామిడిపల్లి ప్రభుత్వ భూములు కబ్జాకు గురైందని మద్ది రాజశేఖర్ రెడ్డి చేసిన తప్పుడు ప్రచారాలు వాస్తవం కాదని మాజీ కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్ ఆరోపించారు. శనివారం మాజీ కార్పొరేటర్లు ఓ ప్రకటన ద్వారా విలేకరులకు ఇచ్చిన సమాచారం ప్రకారం. మద్ది రాజశేఖర్ రెడ్డితన భార్య మాజీ కార్పొరేటర్ సబిత రాజశేఖర్ రెడ్డిని అడ్డుపెట్టుకొని మామిడిపల్లి గ్రామంలో అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. మామిడిపల్లి గ్రామం వైష్ణోయ్ గ్రూప్ డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, రాజశేఖర్ రెడ్డి డబ్బుల డిమాండ్‌కు పాల్పడుతున్నాడని, డబ్బులు ఇవ్వకపోతే బ్లాక్మెయిలింగ్‌కి దిగజారాడని ఆరోపించారు. అంతే కాకుండా తనకు ప్రాణహాని ఉందని డీజీపీకి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మామిడిపల్లి గ్రామం సర్వే నెంబర్ 32 లో గల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని రాజశేఖర్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశాడు. కానీ గతంలో ఆ భూమిని మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో సర్వే చేసి, వాటి వివరాలను కలెక్టర్ కు అందించడం జరిగిందన్నారు. అధికారులు చేసిన సర్వేను సైతం తప్పు పట్టిన రాజశేఖర్ రెడ్డి కి గ్రామంలోని ప్రతి ఒక్కరు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. మామిడిపల్లి గ్రామం సర్వే నెంబర్ 10లో స్మశాన వాటిక, గౌడ కులస్తులకు కళ్ళు కాంపౌండ్ ఉందని, అవి గ్రామం ఏర్పడినప్పటి నుంచి ఉన్నప్పటికీ, వాటి విషయంలో కూడా తప్పుడు ఆరోపణలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డిదన్నారు. సర్వేనెంబర్ 141లో ఉన్న భూమి కబ్జాకు గురైంది అంటున్న రాజశేఖర్ రెడ్డి, అక్కడ మీ ఇల్లు కూడా ఉంది అది కూల్చమంటారా రాజశేఖర్ రెడ్డి అని ప్రశ్నించారు. ప్రెస్టేజ్ వెంచర్‌లో మగ్రివాణికుంట రెండు ఎకరాలు కబ్జాకు గురైందని అంటున్న రాజశేఖర్ రెడ్డి, ప్రెస్టేజ్ కంపెనీ, వైష్ణోయ్ గ్రూప్ కంపెనీ లీగల్ గా చట్టప్రకారం అన్ని పత్రాలు పొంది వెంచర్ మొదలు పెట్టి కొన్ని నెలలు గడుస్తున్నాయి. అప్పుడు రాని ఆరోపణలు రాజశేఖర్ రెడ్డికి ఇప్పుడు ఎందుకు వస్తున్నాయో గ్రామంలోని ప్రతి ఒక్కరికి అర్థమైంది అన్నారు. రాజశేఖర్ రెడ్డి మీరు వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరైనది కాదని, అవగాహన లేకుండా తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. స్థానికంగా ఉన్న ఎడ్ల కృష్ణారెడ్డిని, వైష్ణోయ్ గ్రూప్ వెంచర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. డబ్బు పలుకుబడి ఉండి గ్రామంలో ఏ ఒక్కనాడయిన అభివృద్ధికి సహకరించని రాజశేఖర్ రెడ్డి డబ్బు కోసం ఇంత నీచ బుద్ధికి దిగజారుతారా అని మండి పడ్డారు. మీకు అంతగా మామిడిపల్లి గ్రామ ప్రజలపై, గ్రామ అభివృద్ధి పై శ్రద్ధ ఉంటే గ్రామ అభివృద్ధి కోరుకుంటే, మీకు చిత్తశుద్ధి ఉన్నట్లయితే గ్రామంలో స్మశాన వాటిక, పేద విద్యార్థులకు స్కూల్ స్థలం లేదు, వీటిపై శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

మామిడిపల్లి గ్రామం సర్వేనెంబర్ 99లో ప్రభుత్వ భూమి కబ్జా గురైందని, దమ్ము ధైర్యం ఉంటే రాజశేఖర్ రెడ్డి మీరు అక్కడ ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో మాట్లాడి పది ఎకరాలు పేదల కోసం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా కానీ పక్షంలో గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిపై, ప్రెస్టీజ్ కంపెనీ, వైష్ణోయ్ గ్రూప్ డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డిపై ఇష్టారాజ్యంగా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, తప్పుడు ఆరోపణలు మానుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని మాజీ కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్‌లు రాజశేఖర్ రెడ్డికి హితవు పలికారు.

# ఘనంగా బోనాలు ఉత్సాహాలు

● బడంగ్ పేట్‌లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా బోనాలు సంబరాలు




బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు.

**బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 19):**
బడంగ్ పేటలోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో బోనాల సంబరాలు అంబరాన్నంటాయినీ స్కూల్ యజమాన్యం అన్నారు. విద్యార్థులందరూ రంగురంగుల దుస్తులు ధరించి బోనం ఎత్తుకొని అమ్మవారికి ఊరేగింపుగా వెళ్లి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప పాల్గొని మాట్లాడాడు...తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండగ ఈ బోనాల పండుగని, అందరి పైన అమ్మవారు తమ కరుణాకటాక్షాలు కురిపించాలన్నారు. పాఠశాల వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అత్యంత శక్తివంతమైన అమ్మవారిని బోనాల సందర్భంగా పూజించుకొని తరించడం తెలంగాణ ప్రజానీక అదృష్టం అన్నారు. విద్యార్థులు అందరూ బోనం ఎత్తుకొని పోతురాజుల సమక్షంలో బడంగ్పేట్ లోని అమ్మవారికి బోనాలను సమర్పించి తమ కోరికలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ భానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆమనగల్‌లో నిర్వహించే వికలాంగుల వృద్ధుల పింఛన్ల సదస్సును విజయవంతం చేయాలి : పుట్ల గారి గణేష్ మాదిగ



**గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 19)** రంగారెడ్డి జిల్లా అమంగల్ లో ఈనెల 21న ఆసరా, వికలాంగులు ,వృద్ధుల పింఛన్ల జిల్లా సదస్సును విజయవంతం చేయాలి అని ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ల గారి గణేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తమను గెలిపిస్తే ఆసరా పింఛన్లు 4000, వికలాంగులకు 6000, అందులకు కండరాలు పట్టేసిన వాళ్లకు 15000 వీరితో పాటు బీడీ కార్మికులకు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి . అధికారంలోకి వచ్చి18 నెలలు కావస్తున్న వాటి ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆసరా వికలాంగుల అందులో కాళ్ళ కండరాలు పట్టేసిన వారికి పింఛన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. పెంచకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టి ఫించన్ల లబ్ధిదారులకు అండగా ఉంటామన్నారు. పేద ప్రజలకు ఇస్తానన్న పింఛన్లు ప్రతినెలకు 1000 కోట్ల చొప్పు న 18 నెలలకు 18వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టించి వారి ఉసురు పోసుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ వ్యవస్థాపకడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆగస్టు 13న వికలాంగులు, అందులు బీడీ కార్మికుల, ఆసరా పింఛన్లు రానివారితో హైదరాబాదులో భారీ బహిరంగ సభ పెట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పింఛన్లు మంజూరు చేసి తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిందిగా హితవు పలికారు. ఈనెల జూలై 21న రంగారెడ్డి జిల్లా అమంగల్ లో జరిగే ఎమ్మార్పీఎస్ సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు వెల్లడించారు. మండలంలోని పింఛన్లకు అర్హులైన వారందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# బిజెఎంసిలోని ఇంటి యజమానులు హెచ్ఎండబ్ల్యుఎస్ క్యాన్ నెంబర్లు తప్పనిసరిగా తీసుకోవాలి : మేనేజర్ శ్రీనివాస్



**గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 19)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంటి యజమానులు క్యాన్ నెంబర్లు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్ఎం డబ్ల్యు ఎస్ కిస్మత్పూర్ సెక్షన్ మేనేజర్ శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ రోజు రోజుకి అభివృద్ధి చెందుతుందన్నారు. తమ వద్ద ఉన్న సమాచార ప్రకారం కార్పొరేషన్ లో సుమారుగా 40 వేల నివాసాలు ఉంటే క్యాన్ నెంబర్స్ మాత్రం 14000 మాత్రమే ఉన్నాయన్నారు. అందరికీ మంచినీటి కనెక్షన్లు ఉన్నప్పటికీ క్యాన్ నంబర్స్ మాత్రం తీసుకోలేదని . దానివల్లనే ప్రజలందరూ సరిపోను నీటి సరఫరా ను చేయలేకపోతున్నామని చెప్పారు. రిజర్వాయర్ల నుండి క్యాన్ నెంబర్స్ అనుగుణంగానే నీటి నీ కార్పొరేషన్ కి ఉన్నతాధికారులు అందిస్తారని వెల్లడించారు. ఇబ్బంది ఉన్న వీలైనంత మంచినీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని .దీనిలో భాగంగానే హిమాయత్ సాగర్ జలాశయం నుండి నీటిని తీసుకొని కొన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

గుడిమల్కాపూర్ రిజర్వాయర్ నుండి వచ్చే నీటిని మిగతా ప్రాంతాలకు అందిస్తున్నామని అది కూడా సరిపోవడం లేదన్నారు. సామర్థ్యాన్ని పెంచడానికి ఉన్నత అధికారులతో సంప్రదింపులు చేస్తున్నామని సూచించారు. ఇంటి యజమానులు తప్పనిసరిగా క్యాన్ నెంబరు తీసుకోవాలని కోరారు. క్యాన్ నెంబర్ లు తీసుకోవడం వలన మరింత నీటి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని నీటి సరఫరా పెరుగుతే బిజెఎంసిలో మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్నారు. క్యాన్ నెంబర్ తీసుకోవడం వలన హెచ్ ఎం డబ్ల్యూఎస్ శాఖ నుండి అతి తక్కువ రుసుముతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుందని తెలిపారు. దీంతోపాటు సమస్యాత్మకమైన కాలనీలలో వాట్సాప్ గ్రూప్ లను సైతం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

# తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న అమరేందర్ రెడ్డి

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 19):** ఆషాడ మాస బోనాల సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో నిర్వహించిన అమ్మవారి తొట్టెల ఊరేగింపులో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఉత్సవాలను ప్రారంభించారు. అమ్మవారి తొట్టెల ఊరేగింపు ఉత్సవాలను చత్రపతి శివాజీ యూత్, జొన్నాడ పోచమ్మ ఆలయ కమిటీ, జై భీమ్ యూత్ అసోసియేషన్, ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జంగయ్య, వంగేటి మధుసూదన్ రెడ్డి, రామస్వామి, ఆంజనేయులు, రాజేష్ ఠాకూర్, సత్య ప్రకాష్, మిట్టు, టి దినేష్, జయవర్ధన్, ఉదయ్ కుమార్, అరుణ్ కుమార్, సిహెచ్ పవన్



కుమార్, మహేష్, సాయి, వరుణ్, సాయికుమార్, దినేష్, వంశీ, కృష్ణ, జొండ, భాస్కర్, నరసింహ, సంతోష్, ప్రసాద్, సుధా, పోచం తదితరులు ఉన్నారు.

# రేపు ప్రజావాణి రద్దు....

● బోనాల పండుగ సందర్భంగా సెలవు ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 19):రేపు(సోమవారం) బోనాల పండుగ ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లా లో జరిగే ప్రజా వాణి రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు రాకూడదని విజ్ఞప్తి చేశారు.

# బోడుప్పల్‌లో పర్యటించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**ఇందిరమ్మ ఇండ్లు, ఇన్-సిటు పథకం, మహిళా శక్తి స్టాళ్లను పరిశీలన**





మాజీ మేయర్‌తో కలసి కాలనీలను పర్యటించిన అదనపు కలెక్టర్ రాధికా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 19):** ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా శనివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ, 28వ డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలోని ఇందిరమ్మ ఇండ్లు, ఇన్-సిటు పథకం (అంటే మురికివాడల వాసులకు అదే చోట లేదా సమీపంలో నూతన ఇళ్ల నిర్మాణం) కింద మురికివాడల గుర్తింపు, ఉచిత కంటి తనిఖీ వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి" స్టాళ్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ లు, మున్సిపల్ కమిషనర్ శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు నాయి బ్రహ్మణ సేవలు బంద్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 19):** తమ వృత్తికి వస్తున్న అన్యాయం, అపహాస్యాన్ని నిరసిస్తూ జిల్లాలో నెల రోజులపాటు సంప్రదాయ సేవలన్నింటిని నిలిపివేస్తున్నట్టు నాయి బ్రహ్మణ జేఏసీ సభ్యులు తెలిపారు. తము అందించే పుట్టు వెంట్రుకలు తీయడం, గుండు చేయడం, మైల ప్రోలు వ్రాయడం, గోర్లు గీకడం, సన్నాయి వాయించడం లాంటి కార్యక్రమాలు నిలిపివేయబడ్డాయని తెలిపారు. ఒక వారం రోజుల్లోనే జిల్లా స్థాయిలో కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, న్యాయవ్యవస్థ స్పందించి తగిన న్యాయం చేయకపోతే, తదుపరి ఇతర జిల్లాల్లో కూడా ఇదే విధంగా సేవలను నిలిపివేయనున్నట్టు జేఏసీ హెచ్చరించింది. ఇక కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కావడం లేదని, పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వాలు చెప్పి మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలోగా స్పందన లేకపోతే, వధూవరులకు తలనీలాలు తీసే కార్యక్రమాన్ని కూడా నిలిపివేస్తామని స్పష్టం చేశారు. "ఏ పని ఎవరైనా చేయవచ్చని చెబితే, మా పనులు కూడా ఇతర మతస్థులతో చేయించండి. కానీ మాపై ఒత్తిడి తేవద్దు" అంటూ నాయి బ్రాహ్మణ జేఏసీ పిలుపునిచ్చింది.

## సత్యనారాయణ కాలనీలో బోనాల సంబురం

- కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహణ
- స్థానిక నేతలు పాల్గొనడం విశేషం



కీసర,మేజర్ న్యూస్ (జూలై 19): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం బోనాల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. స్కూల్ ప్రాంగణం తల్లిదండ్రులతో, విద్యార్థులతో, సంబురాలతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, అన్నం రాజు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులతో కలిసి బోనాలు సమర్పించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ... పౌరాణిక విలువలు కలిగిన బోనాల పండుగను చిన్ననాటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుక

**ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులతో కన్నుల పండుగగా ఉత్సవం**



**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై,19):** తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను మేడ్చల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విభాగాల విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. విద్యార్థినిలు అమ్మవారి వేషధారణలో కనిపించి పండుగ ఆహ్లాదాన్ని పెంచారు. నిత్యాలతో అమ్మవారిని వందించి ఆశీర్వాదం పొందారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సంధ్యారాణి స్వయంగా అమ్మవారి బోనం ఎత్తుకొని టెంపుల్‌కు తీసుకెళ్లి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ మౌనిక, అకాడమిక్ ఇంచార్జ్ రమేష్ గౌడ్, ఐకాన్ ఇంచార్జ్, ఇతర ఉపాధ్యాయులంతా విద్యార్థులకు తోడుగా పాల్గొని పండుగను విజయవంతంగా నిర్వహించారు.

## జూలై 23 విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**విద్యార్థి సమస్యలపై ఏఐవైఎఫ్ మద్దతు - గోడ పత్రిక ఆవిష్కరణ**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 19):** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలు, ప్రైవేట్ విద్యా వ్యవస్థలో ఫీజుల దోపిడీపై కేంద్రంగా జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాలు పాఠశాలలు, కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ బంద్‌కు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కమిటీ బహిరంగంగా మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో శనివారం ఈసీఐఎల్ అంబేద్కర్ కూడలిలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బంద్‌కు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు.

## ధారూర్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్



**ధారూర్, మేజర్ న్యూస్ (జులై19):** ధారూర్ ఎస్సైగా రాఘవేందర్ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ అనిత వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెల్లగా అమే స్థానంలో బంటారం పి ఎస్ఐగా పనిచేస్తున్న రాఘవేందర్ ధారూర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాధ్యతలు చేపట్టారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర కార్యదర్శి



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 19): కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం చిలుముల్ మైలారంలో గల మైనారిటీ గురుకుల పాఠశాలను మైనారిటీ గురుకుల విద్యా సంస్థల తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షఫీవుల్లా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గల వసతులు, భోజనం గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్ రాఘవేందర్ గౌడ్ కు సూచిం చారు. అనంతరం కొడంగల్ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న షాదీ ఖానాను పరిశీలించారు. షాదిఖాన స్థానంలో మహిళ లకు కుట్టు శిక్షణ కేంద్రం, స్కిల్స్, కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు కంప్యూటర్ ట్రైనింగ్, కమ్యూనిటీ మీటింగ్, ఇతర కోచింగ్ సెంటర్ లు, కమర్షియల్ దుకాణాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మైనారిటీ నాయకులు ఎండీ.యూసుఫ్, ఆసిఫ్ ఖాన్, ఎండీ.ముస్తాక్, సిరాజుద్దీన్, రహమాత్ ఖాన్, కాజిమ్, సయ్యద్ హమీద్, ఎంఏ. రహీం తదితరులు ఉన్నారు.

## కీసర సెరినిటీ విద్యార్థుల ప్రతిభ




**కీసర,మేజర్ న్యూస్:** హైదరాబాద్ ఇన్నర్ సిటీ బస్తీ స్పోర్ట్స్ అకాడమిలో కీసర సెరినిటీ మోడల్ స్కూల్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 17 బాలికల కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతిని గెలుపొందారు. ఈమేరకు విద్యార్థులను కీసర సెరినిటీ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ వర ఫాదర్ , అడ్మినిస్ట్రేషనర్ ఫాదర్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్, పి.ఈ. టి వెంకటేష్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి...

**జనగాం గ్రామానికి చెందిన రైతు ముకుంద్ రెడ్డికి ఆర్థిక నష్టం**



పెద్దముల మేజర్ న్యూస్( జూలై 19): పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో ఆ గ్రామ రైతు ముకుంద్ రెడ్డి కి చెందిన 70 వేల విలువగల గేదె, గ్రామ సమీపాన గల ఒక వ్యవసాయ పొలం లో గల ట్రాన్స్ఫార్మర్ దగ్గర ప్రమాదవశాత్తు విద్యుత్ అగాదానికి గురై మరణించింది. దీంతో ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని రైతు ముకుంద రెడ్డి కోరారు. ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎలాంటి రక్షణ లేకపోవడంతో మీ ప్రమాదం జరిగినట్టు రైతు ముకుంద్ రెడ్డి తెలిపారు. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణగా కంచెలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.